*Rights without duties make anarchy*
*Duties without rights make slavery*
- Francis Bacon

April-May 2024
ఏప్రిల్-మే 2024

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Eternal Vigilance is the price of liberty* - Jawaharlal Nehru

## FROM THE GENERAL SECRETARY'S DESK

Militant Greetings to all Comrades....

Our Union in-house magazine VIGILANT has again re-invented itself & has reached out to you beginning this year after a long gap, mainly due to COVID-19.

I am sure that all our Comrades including seniors and also the Younger generations who have joined the organisation in the post-COVID years would have gone through the last edition of VIGILANT and have become more aware of the glorious history of our mighty SBISUHC and its leadership who have made many sacrifices to keep us secure as we are today.

As strong yet caring organisations, SBISUHC & AISBISF have achieved many milestones, showered innumerable benefits to the Membership, the latest being the historic 12th Bipartite Settlement. Total Unity is the mantra for Success. Kudos to all our militant Comrades. Let us continue to exhibit the same Unity & enthusiasm always.

Till we meet again, I appeal to our younger generation comrades & budding leaders to dedicate themselves towards caring & helping out your colleagues in need. This is when new leaders come forth.

Best wishes to you & your families.

R. Sriram
General Secretary

# NONE OF US, IS AS STRONG AS ALL OF US

చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సంఘటన, బ్యాంకింగ్ రంగంలో అత్యున్నత స్థాయిలో వేతనసవరణ అనిచెప్పుకోబడే 11 బైపార్టైట్ సెటిల్మెంట్ ను మించిన ఘన విజయం కామ్రేడ్ S.K. Bandlish గారి సారధ్యలో వారి మేధాశక్తి తో రూపొందించబడి యునైటెడ్ ఫోరమ్ అఫ్ బ్యాంకు యూనియన్స్ నుండి మనకు అంతర్జాతీయ మహిళాదినోత్సవం 8 మార్చి 2024న 12th Bipartite Settlement రూపంలో లభించింది. ఒక్క స్లోగన్ కానీ... ఒక్క అజిటేషనల్ ప్రోగ్రాం కూడ లేకుండా వేతన సవరణ ఇంత త్వరగా జరగడం అనేది మన సంఘటిత శక్తి కి నిజంగా ఒక ఘన విజయం. కామ్రెడ్లందరికి విప్లవాభినదానాలు, శుభాకాంక్షలు. మన పోరాట స్ఫూర్తిని, పోరాటపటిమను పెంపొందించేలా చైతన్యాన్ని ఇనుమడింప చేస్తూ క్రియాశీలకంగా యూనియన్ కార్యకలాపాలను ముందుండి నడపాలని ఈ సందర్భంగా కోరుతున్నాము.

12 వ బైపార్టైట్ సెటిల్మెంట్ జరిగిన మరునాడే 09 మార్చ్ 2024 న మన అల్ ఇండియా స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి & UFBU కన్వీనర్ కామ్రేడ్ S.K. Bandlish గారు తమ తొలి ప్రసంగాన్ని మన స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్, సత్యసాయి నిగమాగమం (హైదరాబాద్) నందు నిర్వహించిన యూత్ అండ్ విమెన్ కాన్ఫరెన్స్ లో చేయడం మనకు గొప్ప అదృష్టం. ఈ కార్యక్రమాన్ని కేవలం యువతరం కామ్రేడ్లు మరియు మహిళా కామ్రేడ్లు సంపూర్ణ బాధ్యతలు చేపట్టి దిగ్విజయంగా నిర్వహించి తమ ప్రతిభను కనబర్చటమే కాకుండా మన యువ కామ్రేడ్లలో ఉన్న కార్యదక్షతను, యువ నాయకత్వ లక్షణాలను నిరూపించారు. యువ కామ్రేడ్లు మరియు మహిళా కామ్రేడ్లు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సమావేశానికి గొప్ప విజయాన్ని చేకూర్చడమే కాకుండా మనం ఏ కార్యక్రమాన్నైనా దిగ్విజయం చేయడంలో ముందుంటామని నిరూపించారు. సమావేశంలో అతిధులకు మన ప్రియతమ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ R. Sriram గారు మరియు మన యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ CH. Sridhar గారు ఘన స్వాగతం పలుకగా ఈ కార్యక్రమంలో మన ఫెడరేషన్ అధ్యక్షులు కామ్రేడ్ Arun Bhagoliwal గారు, మన సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ Sri Rajesh Kumar గారు, ఫెడరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ Kripakaran గారు, ఫెడరేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ Chandra Sekhar గారు, SBISUAC అధ్యక్షులు కామ్రేడ్ Kiran Kumar Reddy గారు మరియు SBISUHC Central Committee & Working Committee సభ్యుల పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని దిగ్విజయంగా నిర్వహించిన మరియు పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేసిన యువ మరియు మహిళా కామ్రేడ్లకు హృదయపూర్వక శుభాభినందనలు.

ఈ సమావేశానికి విచ్చేసిన ఫెడరేషన్ నాయకత్వం, మన యూనియన్ సభ్యులు ఎల్లప్పుడూ ఎలాంటి దిశా నిర్ధేశాన్నైనా వెనువెంటనే అమలుచేసే విధానాన్ని మరియు వారి పోరాటస్ఫూర్తిని ప్రశంసించారు. కార్మిక విప్లవ భావజాలాన్ని, పోరాట పటిమను ముందు తరాలకు పదిలంగా అందజేయాలని, నూతనంగా చేరిన మన సభ్యులను నిత్యచైతన్యంగా తీర్చిదిద్దడంలో ఈ తరం భాధ్యతను నిబద్ధతగా సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. సంఘటిత శక్తి – సమైక్యతా పథమే కార్మిక సంక్షేమ మార్గం.

## FAREWELL

అచంచలమైన దీక్షతో, చెక్కుచెదరని చిరునవ్వుతో, మొక్కవోని ధైర్యంతో, తన నిర్విరామ కృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ మన యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహించడమే కాకుండా ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ కు ఆర్గనైసింగ్ సెక్రటరీ గా భాద్యతలు నిర్వహించిన మన మహిళా కామ్రేడ్ Chalasani Sandhya గారు 29 ఫిబ్రవరి 2024 నాడు పదవీ విరమణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా LHO లోకల్ యూనిట్స్ నిర్వహించిన వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించబడిన మన విమెన్ అండ్ యూత్ కాన్ఫరెన్స్ నందు ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ S.K. Bandlish గారిచే మన ప్రియతమ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ R. Sriram గారి సమక్షంలో కామ్రేడ్ సంధ్య గారికి సన్మాన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. యువతరంలో నుంచి ఇలాంటి మహిళా కామ్రేడ్లు శక్తివంతమైన కార్యకర్తలుగా యూనియన్ కార్యకలాపాల్లో పాలుపంచుకోవాలని ఆకాంక్షిస్తున్నాము.

మన సభ్యులు ఎల్లవేళలా యూనియన్ నాయకత్వం ఇచ్చే ప్రతీ దిశా నిర్దేశాన్ని వెనువెంటనే అమలుచేయడంలో ముందుంటారని మరో సారి నిరూపిస్తూ లెవీ చెల్లింపు ప్రక్రియను అత్యంత తక్కువ సమయంలో పూర్తి మద్దతుతో మరియు సమన్వయంతో పూర్తి చేసిన యూనియన్ ఆఫీస్ బేరర్లు మరియు సభ్యులందరికి హృదయపూర్వక ధన్యవాదములు విప్లవాభినందనలు.

*Farewell :* **COM. C. SANDHYA**, Vice President

## కామ్రేడ్ వై. తారకన్గాథ్ మెమోరియల్ స్కాలర్షిప్పులు

మన ప్రియతమ దివంగతనేత కామ్రేడ్ వై. తారకన్గాథ్ జ్ఞాపకార్థం ప్రభుత్వ బోర్డులచే నిర్వహించబడిన ఎస్.ఎస్.సి. మరియు ఇంటర్ (ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం) వార్షిక పరీక్షలలో 90%కు మించి మార్కులు పొందిన వారికి రూ.1,116/- చొప్పున, 85% నుంచి 90% వరకు మార్కులు పొందిన వారికి రూ.555/- చొప్పున మన సభ్యుల పిల్లలకు ప్రతి సంవత్సరము మన యూనియన్ స్కాలర్షిప్పులను అందచేస్తోంది. కొవిడ్ తరువాత కాలానికి గాను 2022-23 & 2023-24 విద్యా సంవత్సరాల స్కాలర్షిప్పులతో మరల మన యూనియన్ స్కాలర్షిప్పులను పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా సభ్యులు తమ పిల్లల మార్చి/ఏప్రిల్, 2023 & 2024 సంవత్సరపు పరీక్షల మార్కుల జాబితాలను (Improvement మార్కులు ఆమోదించబడవు), వారి ఫోటోను (వెనుకవైపున వారి పేరువ్రాసి) లోకల్ సెక్రటరీల ద్వారా జూలై 31, 2024లోపు చేరేలా యూనియన్ హెడ్ క్వార్టర్స్, హైదరాబాద్ కు పంపగలరు.

## APPEAL TO MEMBERS

మన సభ్యులలో ఎందరో రచయితలు, సామాజిక - సాహిత్య పరంగా తమచుట్టూ ఉన్నవారిని చైతన్యవంతుల్ని చేయగలిగిన చేవ కలిగిన వారున్నారు. విజిలెంట్ మీ అందరినుంచి బ్యాంకింగ్ రంగ, సాహిత్య, ఆరోగ్య, ఆర్థిక తదితర అంశాలపై మీ ఆర్టికల్స్, కవితలు మొదలగునవి పంపగలరని కోరుతోంది.

# Photo Gallery of Branch Visits & Focal Point Meeting

# Members Page

జీతం డబ్బులకోసమే ఎవరైనా ఉద్యోగం చేసేది నిజమే కానీ జీతం జీవితాన్ని తినేసేంతగా సంపాదన వెనకాతల పడగూడదని తెలుపుతూ మిర్యాలగూడ బ్రాంచి నుంచి కామ్రేడ్ S. జీవన్ కుమార్ గారు పంపిన ఆర్టికల్ నిజంగా ఆలోచనలు రేకెత్తించేదిలా ఉంది. లోన్లు, ఈఎంఐలు, ప్రాపర్టీలు సంపాదన ఇవికాదు జీవితం, మనవాళ్లతో మనకోసం, మనవారికోసం జీవించేది జీవితం అంటూ..... Yes. It is absolutely correct. సంపాదన జీవితంలో భాగం మాత్రమే కానీ మొత్తంగా జీవితం కాదు.

**జీతం విలువైన దే నేస్తం... కానీ .... జీవితం ఇంకా విలువైనది**

(socio-economic exhibitionism effect on the common man)

ఆఫ్రికా ఖండంలోని ఒక తెగవారు కోతులను పట్టుకోవడానికి చెట్లకు వాటి చేతులు మాత్రమే పట్టే వీలుగా తిరిగి రాకుండా ఉండే వీలుగా ఒక రంధ్రాన్ని చేసేవారు. అందులో ఆహార పదార్థాలను ఉంచేవారు. కోతులు ఎప్పుడైతే ఆశపడి వాటిని తీసుకోవడానికి ప్రయత్నించినప్పుడు చేతులు వాటి నుండి బయటికి రాకుండా ఉండేవి. అప్పుడు సులువుగా కోతులని పట్టుకునేవారు.. దీనినే మంకీ ట్రాప్ అంటారు..

దీని నుండి మనీ ట్రాప్ అనేది ఉద్భవించింది అని చెప్పవచ్చు.. ఈ మనీ ట్రాప్ ఉచ్చులో ఒక సాధారణ వ్యక్తి ఏ విధంగా ఇరుక్కున్నాడో దీన్నిబట్టి మనకు అర్థమవుతుంది.

ఒక సాధారణ వ్యక్తి కష్టపడి ఒక ఉద్యోగాన్ని సంపాదించిన తర్వాత ఏ విధంగా ఈ 'మనీ ట్రాప్' ఉచ్చులో ఇరుక్కున్నాడో తెలుసుకుందాం.... ఒకసారి అతను ఉద్యోగంలో చేరిన తర్వాత అతని మీద సేటస్ యొక్క ట్రాపింగ్ అనేది జరుగుతుంది.. మొదట సోషల్ మీడియా ప్రభావం ద్వారా తన చుట్టూ ఉన్నవారు ఎంత సంతోషంగా ఉన్నారనే భావన కలుగుతుంది దీనినే ఆర్థిక శాస్త్రంలో ప్రదర్శన ప్రభావం అని అంటారు. మనకు ఉన్న దానిని సోషల్ మీడియా ద్వారా నలుగురికి చూపించడం, ఇలా చూపించడం వలన చిన్న సగటు ఉద్యోగస్తులు కూడా చిన్నచిన్న కోరికలను తీర్చుకోవాలని ఆత్రుత పడి ఈ మనీ ట్రాప్స్ ఉచ్చులో చిక్కుకుంటున్నాడు. ఒక కుటుంబం ఒక పని చేసేటప్పుడు తమని సమాజం ఎంత గొప్పగా చూడాలి అని దానిని ప్రదర్శించాలని అనుకుంటుందో దానినే ప్రదర్శన ప్రభావం (socio-economic exhibitionism effect) అంటారు.

ఒక సాధారణ ఉద్యోగికి నెలకు ఒకసారి జీతం సంవత్సరానికి ఒకసారి ఇంక్రిమెంట్ ఇది సాధారణం కానీ ఈ ప్రదర్శన ప్రభావం వలన తన సంపాదన సరిపోక ఒక క్రెడిట్ కార్డు తీసుకోవడం జరుగుతుంది .

ఇది తన సంపాదనకు మినిమమ్‌గా మూడు రెట్లు ఉంటుంది ఇది మనీ ట్రాప్ లో మొదటి దశ.. క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించాలి కానీ తన సంపాదన సరిపోదు.. దానివల్ల ఈఎంఐ అనే ట్రాప్ లో చిక్కుకోవడం జరుగుతుంది.. ఇది మనీ ట్రాప్ లో రెండవ దశ.. కొంతకాలం తర్వాత కారు కొంటాడు మళ్లీ కొద్ది కాలం తర్వాత హౌసింగ్ లోన్ తీసుకుంటాడు.. ఇలా తన నెల జీతం కంటే అప్పులు ఎక్కువగా చేస్తాడు.. ఇలా తన జీవితకాల సంపాదనను ఈ EMI లు కట్టుకోవడానికి సరిపోనిస్తాడు..

వేరే వాళ్ళ పిల్లలు మంచి మంచి స్కూళ్లలో చదువుతున్నారని ఆవేశపడి తమ స్తోమతకు మించి తమ పిల్లల్ని కూడా ఆ స్కూల్లో చదివించాలని తాపత్రయంతో ప్రదర్శన ప్రభావంతో లేనిపోని అప్పులు చేస్తున్నారు ..

ఇప్పుడు ఆ సదరు ఉద్యోగికి 60 సంవత్సరాలు పూర్తవుతాయి, తన కారు పాతది అవుతుంది, తన ఇల్లు పాతది అవుతుంది.. పిల్లలు బంధువులు ఎక్కడో దూరంగా ఉంటారు కానీ ఈ EMI లు మాత్రం ఇంకా తనవెంటే మిగిలే ఉన్నాయి.. ఇలా ప్రదర్శన ప్రభావం వలన ఒక సదరు ఉద్యోగి తన సంపాదనని ఈ మనీ ట్రాప్ లో చిక్కుకొని ఖర్చు చేస్తున్నాడు.

తన కొడుకు "నాన్నా ఆడుకుందాం రా" అని పిలిచినప్పుడు ఆ తండ్రికి తన ఈ EMI లు కట్టుకునే పనిలో తీరిక ఉండదు. తర్వాత ఆ తండ్రి కొడుకుని "ఆడుకుందాం రా" అని పిలిచినప్పుడు ఆ కొడుకుకీ తీరిక ఉండదు.. ఇంకా ఎందుకు ఆ జీతం, సంపాదన, ఇలాంటి జీవితం ......... ఈ మనీ ట్రాప్ ఉచ్చు లో చిక్కుకోవడానికా?!!.. ఆలోచించాలి ఉన్నంతలో ఉన్నతంగా బతకడానికి ప్రయత్నం చేయాలి.. ప్రదర్శన ప్రభావం (socio-economic exhibitionism effect) నుంచి బయటపడాలి..కోతి లాగా అత్యాశకు ఆశపడి మనీ ట్రాప్ లో చిక్కవద్దు

మనకోసం, మనవాళ్ళకోసం, మన చుట్టూ ఉన్న సమాజం కోసం మన విలువైనటువంటి సమయాన్ని కేటాయించాలి.

ఒక మొక్కని నాటండి,

ఒక మంచి పని చేయండి,

ఒక మంచి జీవితాన్ని అనుభవించండి,

కుదిరితే ఆ నలుగురిని సంపాదించండి.

జీతం విలువైన దే నేస్తం... కానీ?! .... జీవితం ఇంకా విలువైనది.!!

- Com. S. Jeevan Kumar

Miryalaguda Unit

## భద్రం బీకేర్‌ఫుల్ ... బ్యాంకర్

నేటి బ్యాంకింగ్ రంగంలో జరుగుతున్నటువంటి మార్పుల దృష్ట్యా, కొత్త కొత్త పద్ధతుల దృష్ట్యా మనమంతా ఎప్పటికప్పుడు ఆ మార్పులను స్వాగతిస్తూ వాటికి అనుగుణంగా మన పనిని నిర్వర్తించాల్సి వస్తుంది. వాటిని అమలుపరిచే క్రమంలో మనమంతా ఎంతో అప్రమత్తంగా, జాగరూకతతో వ్యవహరించాలి. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో బ్యాంకుల్లో చేరేవారి సంఖ్యలో యువత ఎక్కువగా ఉండటం, గ్రాడ్యుయేషన్ చేసి బ్యాంకుల్లోకి వస్తున్నవారి సంఖ్య పెరుగుతూ వస్తుంది. వారు, ఈ మార్పులని త్వరగానే గమనిస్తూ దానికి అనుగుణంగా ప్రవర్తిస్తూ ముందుకు సాగుతున్నారు. కాని, కొన్ని చిన్న చిన్న పొరపాట్లు, అనుభవలేమి కారణంగా అనవసరంగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. రేపటి బ్యాంకు భవిత నేటి మన యువతపై ఎంతో ఉంది కావున, వారు ఎంతో జాగ్రత్తగా మసలు కోవటం ఎంతో ముఖ్యం. వారికే కొన్ని సూచనలు, సలహాలు.

ఏదో త్వరగా పని ముగించేద్దాం అనుకుని వేగంతో ఆగం అవ్వకండి. దాని ద్వారా చేసే అప్పులు ఒక్కోసారి చాలా ఇబ్బందులకు గురిచేస్తాయి. కొంచెం సంయమనంతో, తప్పులకి ఆస్కారం లేకుండా ఉండటం మంచిది. బ్యాంకర్ జీవితం మొత్తం '0' నుంచి '9' అంకెల మధ్యలోనే ఊగిసలాడుతూ ఉంటుంది. అందుకని లావాదేవీలు చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఖాతా నెం.ని సరిచూసుకుని పోస్ట్ చెయ్యడం ఉత్తమం.

తెలుగులో ఒక కవి "కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్" అన్నాడు. కానీ, అది మన బ్యాంకింగ్ రంగానికి వర్తించదు. అంకెలు తారుమారు అయితే పెద్ద పొరపాటే. తరువాత వాటి పర్యవసానాలు భరించవలసి వస్తుంది. కావున జాగ్రత్త వహించండి. మీకు తెలియని పని, మీ దగ్గరకి వచ్చినప్పుడు, అందులో అర్థంకాని విషయం ఉన్నప్పుడు, మొహమాటపడకుండా, మీ సీనియర్లని అడిగి తెలుసుకుని చేయడం మంచిది. వారి సలహాలు తీసుకుని ఎలా చేయాలో తెలుసుకొని చేయడం ఉత్తమమైనది.

మనకి రోజు రకరకాల కస్టమర్స్ తారసపడుతూ ఉంటారు. ఒక్కొక్కరిది ఒక్కోరకమైన మైండ్‌సెట్. వారితో తక్కువ మాట్లాడుతూ వీలైనంత త్వరగా వారి పని ముగించి పంపించడం మంచిది. అనవసరమైన వాగ్వాదాలు, గొడవలు పెట్టుకోవడం మంచిదికాదు. దాని ప్రభావం క్యాష్ కౌంటర్‌లో కూర్చున్నవారిపై ఎక్కువగా ఉంటుంది. సంభాషణలని పెంచకుండా వీలైనంత త్వరగా దానినుంచి బయట పడడం మంచిది. కస్టమర్ ఏది మాట్లాడినా, మనల్ని చిరాకుపెట్టినా బదులు ఇవ్వకుండా మన పని మనం చేసుకుని వెళ్ళిపోవాలి. మన మేనేజ్‌మెంట్ దృష్టిలో "Customers is King" అనే ధోరణిలోనే ఉంటారు. అంతా మనదే తప్పు అనే ఆలోచనలతోనే ఉంటారు. అందుకే మనం తగ్గి ఉండటం మంచిది. ఒక పాపులర్ డైలాగ్‌ని గుర్తుకు తెచ్చుకుని, "ఎక్కడ నెగ్గాలో కాదు ... ఎక్కడ తగ్గాలో తెలిసినవాడు గొప్పవాడు" అలా అనుకుని మనం గొప్పవాళ్ళం అయిపోదాం.

ఎటువంటి Request Letter లేకుండా, Customers లేకుండా, ఏవిధమైన లావాదేవీలు చేయకండి. ఈ మధ్య ఫోన్‌ద్వారా కాల్స్ చేస్తూ, నేను స్టాఫ్‌ని అని చెపుతూ ... మా బంధువుల A/c మీ దగ్గర ఉంది, కొంచెం ఫోన్ నెం. మార్చండి. CIF Amend చెయ్యండి అని అడగడం చూస్తున్నాం. అటువంటి కాల్స్‌ని సున్నితంగా తిరస్కరించండి. వీలైతే బ్రాంచ్ మేనేజర్ Mailకి ఒక Requestని పంపమని చెప్పండి. అంతే తప్ప, ఫోన్‌లో చెప్పారు కదా, మన స్టాఫ్‌యే కదా అని ఎటువంటి తప్పులు చేయకండి. తరువాత ఏదైనా తప్పు జరిగితే వారెవరూ మీతో రారు. మిమ్మల్ని బాధ్యులను చేస్తారు. కాబట్టి జాగ్రత్త వహించండి.

వీలైనంతవరకు కౌంటర్‌లో ఉన్నంతసేపు ఫోన్ కాల్స్‌ని Avoid చెయ్యండి. మరీ అర్జెంట్ అయితే తప్ప వాటిని ముట్టుకోకండి. క్యాష్‌లో ఉన్నవారు, మరీ ముఖ్యంగా దీనిని పాటించండి. ఒకవేళ మాట్లాడాల్సివస్తే, మీరు చేస్తున్న పనిని ఆపి, రెండు నిమిషాలు ఫోన్ మాట్లాడిన తర్వాత మీ పనిని కొనసాగించండి. రెండూ ఒకేసారి చేస్తూ ఒకచేత్తో ఫోన్, మరోపక్క క్యాష్ అస్సలు చేయకండి. మొదటికే మోసం వస్తుంది.

ఇలా చిన్న చిన్న తప్పులను సరిచేసుకుంటూ, ఆవేశాన్ని పక్కనపెట్టి ఆలోచనతో మీ పనిని మీరు చేసుకుంటూ, ఉదయం నుండి సాయంత్రం వరకు మీ పనిని శ్రద్ధగా, ఆనందంగా చేసుకుంటూ ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఆనందమయ జీవితాన్ని గడపాలని కోరుకుంటూ ...

**"భద్రం బీ కేర్‌ఫుల్ ... బ్యాంకర్" ...**

*Article by :* **Com. M. L. N Rao**
Senior Associate
BS Road Branch, Choutuppal Unit

## కవితా కాలమ్

మహిళా వికాస సౌరభం
నవశకాని కొక ఆరంభం
యువత కలిసి నడిచిందా
రానున్నది శుభతరుణం.....
మహిళ ఆలోచన ఒక చక్రం,
యువత ఆచరణ మరో చక్రమై పూన్చిన విజయరథం మనసంఘం
మహోన్నత నాయకత్వ సారథ్యంలో
సమిష్టిగ సమరశంఖానాదం
పూరిస్తే విజయాలే విజయాలు
సభ్యుల జీవితాల్లో
వెలుగులే వెలుగులు.
ఐక్యమత్యమే బలమన్నది
ఎలుగెత్తి చాటుదాం
ఆచరించి చూపుదాం,
మన భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకుందాం.....
అందరికీ మహిళాదినోత్సవ శుభాకాంక్షలతో

- Com. Bhanu Priya
RACPC, L.B. Nagar

నడుం కట్టి నడవాలి యువతరం
సభ్యులలో చైతన్యం తేవాలి యువతరం
స్వార్థపరత మానాలి సమానతను పెంచాలి
కుల మత భేదాలు మాని ఏకమై నడపాలి
నీవు వేరు నేను వేరు అనే మాట మరవాలి
సభ్యుల సంక్షేమమే పరమావధి కావాలి

నడుం కట్టి నడవాలి యువతరం
సభ్యులలో చైతన్యం తేవాలి యువతరం
ఏ సభ్యునికాపదయినా మనదేనని కదలాలి
చైతన్య రథంలా మునుముందుకు కదలాలి

నడుం కట్టి నడవాలి యువతరం
సభ్యులలో చైతన్యం తేవాలి యువతరం
అనునిత్యం మెరిసే ధ్రువతారగా నిలవాలి
చుక్కానిగా నీవే గమ్యానికి చేర్చాలి

నడుం కట్టి నడవాలి యువతరం
సభ్యులలో చైతన్యం తేవాలి యువతరం
స్వార్థపరత మానాలి సమానతను పెంచాలి
కుల మాత భేదాలు మాని మనం ఏకమై నడపాలి
నీవు వేరు నేను వేరు అనే మాట మరవాలి
సభ్యుల సంక్షేమమే పరమావధి కావాలి

కలం - అరుణాశరత్

## SIM SWAP / SIM CLONING




**చేయవలసినవి:**

✓ సందేహాస్పదంగా ఉన్నప్పుడు మీ టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌తో SIM కార్డ్ స్థితిని ధృవీకరించండి, తెలియని కాలర్లను నమ్మే బదులు.

✓ ఈ సంఘటనను https://cybercrime.gov.inలో సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ మరియు నేషనల్ సైబర్ క్రైమ్స్ రిపోర్టింగ్ పోర్టల్‌కు ఫిర్యాదుచేయండి.

**చేయకూడనివి :**

తెలియని కాలర్లతో ఆధార్ నంబర్ మరియు సిమ్ నంబర్ వంటి రహస్య వివరాలను పంచుకోవద్దు.

# WOMEN & YOUTH CONFERENCE 09-03-2024

SBISUHC

Women & Youth Conference

# SPECIAL REGIONAL COMMITTEE BANJARA HILLS

## బంజారాహిల్స్ రీజియన్ స్పెషల్ రీజినల్ కమిటీ మీటింగ్

తేదీ 21-04-2024 న నిర్వహించబడింది. ఈ మీటింగ్ కి ఎలెక్షన్ ఆఫీసర్లు గా కామ్రేడ్ K.S. Sandilya, DGS (H.Q.) మరియు కామ్రేడ్ M.V. Ramesh, DGS నిజామాబాద్ గార్లు భాధ్యతలు నిర్వహించగా మాడ్యూల్ ఉపాధ్యక్షులు కామ్రేడ్ P. Rambabu, గారు మాడ్యూల్ DGS కామ్రేడ్ D. Uday Bhaskar గారు, AGS కామ్రేడ్ P. Ramesh గారు, కామ్రేడ్ V. Ramakrishna గారు, అసిస్టెంట్ ట్రెసరర్ కామ్రేడ్ S. Madhu గార్ల సమక్షంలో సమావేశానికి విచ్చేసిన డెలిగేట్స్ అయినటువంటి లోకల్ సెక్రటరీలందరు బంజారాహిల్స్ రీజియన్ కు నూతన రీజినల్ సెక్రటరీ గా కామ్రేడ్ P. Raghuram Reddy గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# BANKING SCENARIO

## UNDERSTANDING JOB STRESS AND BURNOUT IN THE WORKPLACE

Job stress and burnout are prevalent issues in today's fast-paced work environments, impacting the well-being of individuals and the overall productivity of organizations. Job stress, characterized by the overwhelming pressure and demands of work, can manifest in various forms, affecting both physical and mental health. As individuals grapple with tight deadlines, high expectations, and demanding workloads, the risk of burnout becomes a looming reality.

Burnout, often described as a state of chronic physical and emotional exhaustion, can lead to feelings of detachment, cynicism, and a diminished sense of accomplishment. This phenomenon is not confined to a specific industry or profession; it transcends boundaries and affects individuals across various sectors.

Several factors contribute to job stress and burnout, including excessive workload, lack of control over one's responsibilities, insufficient support from colleagues or superiors, and a perceived imbalance between effort and reward. Employers play a crucial role in mitigating these challenges by fostering a positive work environment, promoting work-life balance, and providing resources for stress management.

Recognizing the signs of burnout is essential for both employees and employers. Encouraging open communication, implementing stress reduction programs, and fostering a culture of support can contribute to a healthier work environment. Proactive measures, such as regular breaks, employee wellness programs, and flexible work arrangements, can aid in preventing job stress and mitigating the risk of burnout.

In conclusion, addressing job stress and burnout requires a collaborative effort between individuals and organizations. Prioritizing mental health, promoting a healthy work-life balance, and fostering a supportive workplace culture are integral steps toward creating environments where individuals can thrive both personally and professionally.

*Articles by :* **Dr. Swapna Puram**, Ph.D
Mobile : 8125727846

## SBI GETS GOVT'S GREEN LIGHT TO EXIT YES BANK - 25% STAKE WORTH 18,822 CR NOW

State Bank of India (SBI) has received the go-ahead from the government to disinvest its 25.02% stake in Yes Bank, as a lock-in period ended in March, sources told FE. The state-run lender has been a key player in the successful turnaround of the private bank under Reserve Bank of India-driven reconstruction scheme rolled out in March 2020.

According to the sources, US- based Bain Capital, which has ear- marked $7 billion to invest in India over the next three to five years, may show interest in Yes Bank, as also Saudi Arabia's sovereign wealth fund and Japanese funds, among others.

Queries sent to SBI on Friday remained unanswered.

Yes Bank, which reported solid Q4 numbers with a net profit growth of 123% on year, saw its share price close at 26.15 on the BSE on Friday, up 0.73% from the previous close.

Extreme stress conditions when moratorium was imposed;

*Source :* **YES Bank**
presentation to investors on April 27, 2024.

(*Courtesy :* News Paper Article by : **PRASANTA SAHU** New Delhi, 28 April 2024)

## STAY UNITED - STAY PROTECTED

## SBI AIMS TO SURPASS ₹ 1-LAKH CR OPERATING PROFIT IN FY25

State Bank of India has set its sights on surpassing the operating profit milestone of 1-lakh crore in FY25 and has drawn up financial targets accordingly.

The country's largest bank logged an operating profit of ₹ 65,050 crore in the nine months (April- December) of FY24, up 10.08 percent year-on-year (y-o-y). In FY23, it had posted an operating profit of ₹ 83,713 crore.

"In FY23, we became the most profitable financial services company in Indian corporate history and clocked highest net profit ever exceeding ₹ 50,000 crore in a fiscal year... In the period ahead, the bank aspires to scale even greater heights," says Dinesh Kumar Khara, Chairman, SBI.

### FOCUS AREAS

In addition, Khara identified the following as key execution priorities : customer centricity and ease of banking, focus on under-penetrated segments, new generation customers and emerging sectors; mobilisation of low-cost deposits across all geographies; adherence to robust underwriting standards and controlling slippages; boosting non interest income; and optimising costs.

The bank expects domestic deposits and advances to grow by 14 percent and 14.65 percent, respectively, per internal projections for FY25. Overall, deposits and advances (including overseas operations) are seen growing 13.50 percent and 14 percent, respectively.

As on December end 2023, SBI's domestic deposits grew 12.84 percent y-o-y and stood at Rs. 45,67,927 crore. Total deposits, including foreign office deposits, increased by 13.02 percent to Rs. 47,62,221 crore.

The bank's domestic advances were up 14.47 percent y-o-y to stand at 30,30,273 crore. Total whole bank advances, including in foreign offices, were up 14.38 percent to Rs. 35,84,252 crore.

SBI is eyeing a net interest margin (NIM) of 3.35 percent for the whole bank and 3.58 percent for domestic operations. In the nine months of FY24, it recorded whole bank and domestic NIM of 3.28 percent and 3.41 percent, respectively.

The bank wants to contain gross non performing assets (GNPAs) and net NPAs below 2 percent (of gross advances) and 0.60 percent (of net advances), respectively. As on December end 2023, its GNPAS and NNPAs stood at 2.42 percent and 0.64 percent, respectively.

Khara emphasised that the asset quality cycle remained benign in the last few quarters and the bank must continue to keep slippages under check and quality of portfolio impeccable.

*(Courtesy : New paper article by :*
**K. Ram Kumar** *Mumbai 09 Apr 2024)*

## NO NEED TO APPLY FOR PAYMENT OF GRATUITY : HC

'It must be paid within 30 days of cessation of employment'

The High Court of Karnataka has held that the payment of gratuity would not depend upon the employee filing an application before the employer demanding gratuity but it will have to be paid immediately on cessation of the employment.

The gratuity will have to be paid immediately by the employer on cessation of employment in terms of Section 4 of the Payment Gratuity Act, 1972, irrespective of the demand by the employee, the Court said.

Justice M. Nagaprasanna passed the order while rejecting the contention put forward on behalf of two companies Varma Indus trial Pvt Ltd., Bengaluru, and IBC Knowledge Park Pvt Ltd., Bengaluru - that an employee is required to make application for payment of gratuity.

While Varma Industrial had paid gratuity to P.N. Janakiraman Shetty, who had retired in 2002, only after he made an application in 2015. The competent authority established under the Act had issued a direction to the company in 2017 to pay the interest for delay of 13 years for paying gratuity. The authority had also directed IBC Knowledge Park, in which Mr. Shetty worked for a few years, also to pay gratuity along with interest.

Both the companies had questioned imposition of interest on the gratuity amount while contending that they were not at fault while blaming the employee for the delay in making application.

"The argument that gratuity becomes payable to an employee only on application being made to the employer becomes a figment of imagination" in view of the clear mandate in the Act to pay gratuity within 30 days of the employee's cessation of service and interpretation Act by the apex court and various other High Courts.

(Courtesy : **The Hindu** - Special Correspondence Bengaluru 27 Mar 2021)

## SOME IMPORTANT E-CIRCULARS ISSUED

STAFF : SUPERVISING PROMOTION YEAR 2024-25 PROMOTION OF SMGS-IV/SMGS-V (GENERAL/SPECIALIST CADRE OPTION TO OPT OF PROMOTION PROCESS
CDO/P&HRD-CM/44/2023-24 (SL.NO.938/2023-24) DATED 4/1/2024

MEDICAL BENEFIT SCHEME FOR RETIRED WTDS/DMDS/CGMS/ AND FAMILY PENSIONERS OF RETIRED WTDS/DMDS/CGMS
CDO/P&HRD-PPFG/45/2023-24 (SL.NO.940/2023-24) DATED 5/1/2024

STAFF : SUPERVISING ONLINE PORTAL FOR MOVEMENT OF SMGS OFFICERS (FY 2024-25)
CDO/P&HRD-CM/46/2023-24 (SL.NO.943/2023-24) DATED 5/1/2024

E-PHARMACY SCHEME FOR THE MEMBERS OF "SBI HEALTH ASSIST (POLICY 'B')" FOR 2024-25 LAUNCH OF E-PHARMACY SERVICE W.E.F. 22ND JANUARY 2024 FOR ONLINE APPLICATIONS & 26TH JANUARY 2024 FOR OFF-LINE APPLICATION
CDO/P&HRD-PPFG/472023-24 (SL.NO.1005/2023-24) DATED 24/1/2024

POLICY FOR ENGAGEMENT/EMPANELMENT OF RETIRED OFFICERS / CLERICAL STAFF OF THE BANK/E-ABS AND RETIRED OFFICERS FROM OTHER PSBS ON CONTRACT BASIS/SHORT TERM ASSIGNMENT BASIS
CDO/P&HRD-PM/48/2023-24 (SL.NO.1006/2023-24) DATED 25/1/2024

STRENGTHENING DISCIPLINE MANAGEMENT ECO-SYSTEM CENTRALISATION OF APPEALS AND REVIEW MECHANISM RECONSTITUTION OF APPELLATE AND REVIEW COMMITTEES
CDO/P&HRD-PM/49/2023-24 (SL.NO.1007/2023-24) DATED 25/1/2024

CONVEYANCE LOAN SCHEME : REVISION IN SECURITY
CDO/P&HRD-IR/50/2023-24 (SL.NO.1015/2023-24) DATED 31/1/2024

ESSAY COMPETITION-2024
CDO/P&HRD-CM/51/2023-24 (SL.NO.1038/2023-24) DATED 8/2/2024

STAFF : MISCELLANEOUS PAYMENT OF DEARNESS ALLOWANCE FOR THE MONTHS OF FEBRUARY, MARCH & APRIL 2024
CDO/P&HRD-IR/52/2023-24 (SL.NO.1049/2023-24) DATED 9/2/2024

DEARNESS RELIEF PAYABLE TO BANK'S PENSIONERS AND FAMILY PENSIONERS FOR THE MONTHS FEBRUARY 2024 TO JULY 2024
CDO/P&HRD-PPFG/53/2023-24 (SL.NO.1051/2023-24) DATED 12/2/2024

MODIFICATION - REVISED SCHEME FOR COMPASSIONATE APPOINTMENT / REVISED SCHEME FOR PAYMENT OF EX-GRATIA AMOUNT IN LIEU OF COMPASSIONATE APPOINTMENT
CDO/P&HRD-PM/54/2023-24 (SL.NO.1086/2023-24) DATED 22/2/2024

STAFF : MISCELLANEOUS REVIEW OF BANK'S MEDICAL REIMBURSEMENT SCHEME
CDO/P&HRD-IR/55/2023-24 (SL.NO.1097/2023-24) DATED 27/2/2024

STAFF : SUPERVISING CONTINUATION OF PROVISION FOR PROMOTION TO MMGS-III, SMGS-IV & V (GENERAL CADRE) UNDER LIST-"A", "B" & "C"
CDO/P&HRD-CM/56/2023-24 (SL.NO.1099/2023-24) DATED 27/2/2024

STAFF : MISCELLANEOUS INDIVIDUAL HOUSING LOAN SCHEME (IHLS) FOR STAFF REVIEW AND MODIFICATIONS REPAYMENT TERMS
CDO/P&HRD-IR/57/2023-24 (SL.NO.1122/2023-24) DATED 5/3/2024

REWARDS & RECOGNITION SCHEME SBI GEMS - REVISION IN GEMS QUOTA & OTHER GUIDELINES
CDO/P&HRD-CDS/58/2023-24 (SL.NO.1157/2023-24) DATED 15/3/2024

STAFF : MISCELLANEOUS A) INDIVIDUAL HOUSING LOAN SCHEME FOR SCHEDULED TRIBE EMPLOYEES B) INDIVIDUAL HOUSING LOAN SCHEME FOR SC / OBC EMPLOYEES IN CNT AREAS REVISION IN LOAN LIMITS
CDO/P&HRD-IR/59/2023-24 (SL.NO.1159/2023-24) DATED 16/3/2024

TDS ON SALARIES OF EMPLOYEES FINANCIAL YEAR 2023-24 (ASSESSMENT YEAR 2024-25)
CDO/P&HRD-PM/60/2023-24 (SL.NO.1163/2023-24) DATED 16/3/2024

PROMOTION YEAR 2024-25 PROMOTION FROM CLERICAL TO TRAINEE OFFICER (SYSTEMS) IN THE GRADE OF JMGS-I
CDO/P&HRD-CM/61/2023-24 (SL.NO.1176/2023-24) DATED 21/3/2024

AMENDMENT IN STATE BANK OF INDIA EMPLOYEES' PENSION FUND REGULATIONS, 2014:- COMPUTATION OF PENSION AT THE UNIFORM RATE OF 50% INSTEAD OF EXISTING 40% - 50% CALCULATION
CDO/P&HRD-PM/62/2023-24 (SL.NO.1196/2023-24) DATED 26/3/2024

STAFF : SUPERVISING (SPECIALIST CADRE) PROMOTION YEAR 2024-25 VACANCIES FOR PROMOTION TO MMGS-II/III & SMGS-IV / V
CDO/P&HRD-CM/63/2023-24 (SL.NO.1200/2023-24) DATED 27/3/2024

STAFF : SUPERVISING PROMOTION POLICY FOR GENERAL CADRE OFFICERS FOR PROMOTION TO MMGS-II & MMGS-III
CDO/P&HRD-CM/64/2023-24 (SL.NO.1230/2023-24) DATED 30/3/2024

STAFF : SUPERVISING PROMOTION POLICY FOR GENERAL CADRE, OFFICERS FOR PROMOTION TO SMGS-IV & SMGS-V
CDO/P&HRD-CM/65/2023-24 (SL.NO.1232/2023-24) DATED 30/3/2024

## DONATIONS RECEIVED FROM UNITS - UPTO APRIL 2024

| S.No. | NAME | UNIT | AMOUNT |
|---|---|---|---|
| 1 | D.P. Balaji Naik<br>Sr. Associate | I.E. Warangal | 10,000.00 |
| 2 | I. Anjaneyulu<br>Associate | Shapurnagar | 5,555.00 |
| 3 | D. Lala Naik<br>Sr. Head Messenger | CAC, MLG | 1,116.00 |

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : R. SRIRAM, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.